# <u>పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు</u>

**రచయిత:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య
**రాగం:** శ్రీ రాగం
**తాళం:** ఆది తాళం
**క్రియలు:** 8

**<u>పల్లవి:</u>** పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు కొంత |
పెడమరలి నవ్వీనె పెండ్లి కూతురు ||

**<u>చరణం-1:</u>** పేరుగల జవరాలె పెండ్లి కూతురు పెద్ద |
పేరుల ముత్యాల మెడ పెండ్లి కూతురు ||
పేరంటాండ్ల నడిమి పెండ్లి కూతురు విభు |
పేరు కుచ్చ సిగ్గుపడే పెండ్లి కూతురు ||
|| పిడికిట ||

**<u>చరణం-2:</u>** బిరుదు పెండెము పెట్టె పెండ్లి కూతురు నెర |
బిరుదు మగని కంటే పెండ్లి కూతురు ||
పిరిదూరి నవ్వుడే పెండ్లి కూతురు పతి |
పెరరేచే నిదివో పెండ్లి కూతురు ||
|| పిడికిట ||

**<u>చరణం-3:</u>** పెట్టెనే పెద్ద తురుము పెండ్లి కూతురు నేడె |
పెట్టెడు చీరలు కట్టే పెండ్లి కూతురు ||
గట్టిగ వేంకటపతి కౌగిటను వడి |
వెట్టిన నిధానమైన పెండ్లి కూతురు ||
|| పిడికిట ||

Kshetra Carnatic Classical & Kuchipudi Dance Classes
+91 9966200544